KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :108 | మంగళవారం 18 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# ఆడబిడ్డలను అక్రమ కేసులతో

## జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా?


2 లో

ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని..

# తెలంగాణలో జనసేన, టీడీపీతో పొత్తు బీజేపీకే నష్టం


2 లో

## తులం బంగారం ఎక్కడ..?

# రేవంత్ రెడ్డిని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత


2 లో


పేదింటి ఆడబిడ్డల వివాహానికి కల్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయటపడింది

# కేసీఆర్ పాలనలాగే రేవంత్ పాలన


2 లో

అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వంతో పోటీ పడుతోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక వ్యాపారం, లిక్కర్ దోపిడీ, అక్రమ భూముల వ్యవహారం, భూముల అమ్మకాలు, అప్పులు చేయడం, అహంకారపూరిత వ్యవహారశైలి గత బీఆర్ఎస్ పాలన తరహాలోనే ఇప్పుడూ ఉందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలుచేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు.


2 లో

# ప్రధాని మోదీని కలుద్దాం..

## బీసీ కోటాను తేల్చుకుందాం - సీఎం రేవంత్

కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ చేసిందని.. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రంలో కులగణన చేశామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి విడత సర్వేలో కోటి 12లక్షల 15వేల 134 కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొనగా.. రెండో విడతలో 21,715 కుటుంబాలు వివరాలు అందించాయని సీఎం పేర్కొన్నారు.'మొత్తంగా 3 కోట్ల 55 లక్షల 50వేల 759 మంది సర్వేలో వివరాలను అందించారు. మేం చేసిన లెక్క నూటికి నూరు శాతం కరెక్ట్. మేం సభలో పెట్టింది తీర్మానం కాదు.. బిల్లు. బీసీల రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపిన అన్ని పార్టీలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. బీసీల కోసం జెండాలు, అజెండాలు పక్కన ఏకాభిప్రాయంతో ఉన్నాం. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. చట్టబద్ధత కోసం సభలో బిల్లులను ప్రవేశ పెట్టాం. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే మా విధానం. అన్ని పార్టీలను కలుపుకుని పోతాం. 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. రిజర్వేషన్లు సాధించడానికి నేను నాయకత్వం వహిస్తా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు

## తెలంగాణ అసెంబ్లీ ఆమోదం..


2 లో

బీసీ రిజర్వేషన్ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లు కల్పించేలా బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోద ముద్ర పడింది.

## నేటిమాట

కాలి కింద ఉంది కదా అని..
ధూళిని చులకనగా
చూడకు.. 'కళ్లలో'
పడినప్పుడే తెలుస్తుంది..
దాని సత్తా ఏంటో...!



- స్వామి వివేకానంద

# బీజేపీ బీసీ వ్యతిరేక పార్టీ..

## బీఆర్ఎస్ ముదిరాజ్‌లకు టికెట్ ఇవ్వలేదు..

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి సీతక్క ఆగ్రహం..
- ఈటెల రాజేందర్ పై కోపంతో ముదిరాజ్ లకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వలేదు..
- ఇక, బీసీల వ్యతిరేక పార్టీ భారతీయ జనతా పార్టీ: మంత్రి సీతక్క



బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుపై టీఆర్ఎస్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. అపరిచితుడు సినిమాలో మాదిరిగా టీఆర్ఎస్ తన వైఖరి మారుస్తూ వస్తోంది.. ఉదయం రాము.. రాత్రి రేమోగా మారినట్లుగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. ఉదయం రిజర్వేషన్ల పెంపు బిల్లుకు సంపూర్ణ మద్దతూ ప్రకటించిన బీఆర్ఎస్.. సాయంత్రం కాగానే సన్నాయి నొక్కులు నొక్కుతోంది అని విమర్శలు గుప్పించింది. ఈటెల రాజేందర్ పైనా కోపంతో ముదిరాజ్ లకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు.. మా ప్రభుత్వం చేసిన కులగణనకి బీఆర్ఎస్ మొదటి నుంచి వ్యతిరేకంగా ఉంది.. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనార్టీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచలేదు అని విమర్శించింది.

2 లో

# బీసీ రిజర్వేషన్ల బిల్లుకు

## భారాస సంపూర్ణ మద్దతు ఉంటుంది: హరీశ్‌రావు



బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు.

# ప్రధాని మోదీని కలుద్దాం.. బీసీ కోటాను తేల్చుకుందాం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

'కేసీఆర్ సహా అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. అందరి అభిప్రాయం ఒకటే అయినప్పుడు ఇది ఎందుకు సాధ్యం కాదు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదించుకునేలా ప్రయత్నం చేద్దాం. ఈ బాధ్యత అన్ని పార్టీలపై ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. మేం బాధ్యతలు చేపట్టగానే బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టాం. కులసర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. తెలంగాణ సమాజం బలహీన వర్గాలకు రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారని సందేశం ఈ సభ ద్వారా పంపించాలనుకున్నాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

'బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపించింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు గత ప్రభుత్వం గవర్నర్ కు పంపిన ప్రతిపాదనను ఉపసంహరించుకుని కొత్త ప్రతిపాదన పంపిస్తున్నాం. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా సభ ద్వారా తీర్మానం చేశాం. అందరినీ సంప్రదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఈ బిల్లును తీసుకొచ్చాం. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా. బీసీ రిజర్వేషన్ల సాధనకు నేను నాయకత్వం వహిస్తా. అఖిలపక్ష నాయకులు అందరం కలిసికట్టుగా వెళ్లి ప్రధానిని కలుద్దాం. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుందాం' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

'ఇందుకోసం ప్రధాని మోదీ అపాయింట్ మెంట్ ఇప్పించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ సభాపక్ష నాయకుడిని కోరుతున్నా. రాహుల్ గాంధీని కూడా కలిసి పార్లమెంట్ లో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరుదాం. రాహుల్ గాంధీని సమయం తీసుకోవాల్సిందిగా మా పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి బాధ్యత అప్పగిస్తున్నా. సభా నాయకుడిగా నేను మాట ఇస్తున్నా. కులసర్వేలో పొందుపరిచిన బీసీల లెక్క వందశాతం సరైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదు. కామారెడ్డి ప్రకటనకు మేం కట్టుబడి ఉన్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# బీజేపీ బీసీ వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ ముదిరాజ్‌లకు టికెట్ ఇవ్వలేదు..

బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుపై టీఆర్ఎస్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. అపరిచితుడు సినిమాలో మాదిరిగా టీఆర్ఎస్ తన వైఖరి మారుస్తూ వస్తోంది.. ఉదయం రాము.. రాత్రి రేమోగా మారినట్లుగా వారి వ్యవహార శైలి ఉందన్నారు. ఉదయం రిజర్వేషన్ల పెంపు బిల్లుకు సంపూర్ణ మద్దతూ ప్రకటించిన బీఆర్ఎస్.. సాయంత్రం కాగానే సన్నాయి నొక్కులు నొక్కుతోంది అని విమర్శలు గుప్పించింది. ఈటెల రాజేందర్ పైనా కోపంతో ముదిరాజ్ లకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వలేదు.. మా ప్రభుత్వం చేసిన కులగణనకి బీఆర్ఎస్ మొదటి నుంచి వ్యతిరేకంగా ఉంది.. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మైనార్టీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచలేదు అని విమర్శించింది. అధికారం కోల్పోయే ముందు ఎస్టీ రిజర్వేషన్లను పెంచినట్లు డ్రామాలు ఆడారు.. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు అని మంత్రి సీతక్క పేర్కొన్నారు

ఇక, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని అవస్తవాలు మాట్లాడుతున్నారు అని మంత్రి సీతక్క అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో కులగణన చేపడుతున్నాం.. అన్ని రకాల న్యాయ నిపుణులు సలహాలు సూచనలు తీసుకొని కూలగణన చేశాం.. బీజేపీ వాళ్ళు ఇది సాధ్యం కాదని అంటున్నారు.. మొన్న ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. బీసీ బిల్లు సాధ్యం కాదు అని ముందే ప్రిపేర్ అవుతున్నారు.. భారతీయ జనతా పార్టీ బీసీ వ్యతిరేకి అని మంత్రి సీతక్క విమర్శలు గుప్పించింది.

## తెలంగాణలో జనసేన, టీడీపీతో పొత్తు బీజేపీకే నష్టం'

తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో జనసేన, టీడీపీతో పొత్తు కడితే బీజేపీకి నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుతుందన్నారు. ఇదే సమయంలో రాజాసింగ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తెలంగాణ ప్రజలకు పాత ఇనుప సామాను అంటే ఎవరో బాగా తెలుసు అంటూ వ్యాఖ్యలు చేశారు.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మీడియాతో చిట్‌బాట్ మాట్లాడుతూ.. తెలంగాణలో కూటమి గురించి బీజేపీ హైకమాండ్ ఆలోచన చేయవద్దు. జనసేన, టీడీపీతో కలిసి వెళ్తే బీజేపీ నష్టం జరుగుతుంది. అంతరాష్ట్ర వ్యవహారాల్లో ఇబ్బంది అవుతుంది. బీఆర్ఎస్ లాంటి పార్టీలకు లబ్ధి జరుగుతోంది. కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుతోందన్నారు.

రాజాసింగ్ కామెంట్స్ స్పందిస్తూ..'తెలంగాణ ప్రజలకు పాత ఇనుప సామాను అంటే అందరికీ తెలుసు. పార్టీ అంతర్గత వ్యవహారాలు వేదికలపై కాకుండా ఎవరికి చెప్పాలో వారికి చెప్పాలి. రాజాసింగ్ తెలంగాణ బీజేపీకి ఆస్తి వంటి నాయకులు. ప్రధాని మోదీకి ఇక్కడ ఏం జరుగుతుందో పిన్ టూ పిన్ రిపోర్ట్ వెళ్తుంది. అధిష్ఠానం అంతా గమనిస్తోంది. పార్టీకి మంచి జరిగేది నలుగురిలో చెప్పాలి.. చెడు జరిగేది అధిష్ఠానం చెవిలో చెప్పాలి.

పార్టీ ప్రెసిడెంట్‌గా ఈటల, అరవింద్, రామచందర్ రావు, డీకే అరుణ, రఘునందన్ రావు ఎవరో ఒకరు అవుతారు. అధ్యక్షుడితో పాటు ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు పెడితే బాగుంటుంది. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో పార్టీ బలోపేతం కోసం ప్రత్యేకంగా ఇంచార్జ్‌లను పెట్టాలి. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ప్రక్షాళన చేస్తారని వినిపిస్తోంది. అదే జరిగితే కొండా సురేఖ, తుమ్మల, జూపల్లి మంత్రి పదవులు పోతాయి అంటున్నారు అని ఆసక్తికర కామెంట్స్ చేశారు.


# డీలిమిటేషన్‌పై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు..

**కాంగ్రెస్ వైఖరి ఏంటో ఇప్పటిదాకా చెప్పలేదు..**

**అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదు..**

**దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మేం ఎప్పట్నుంచో పోరాటం చేస్తున్నాం..**

**స్టాలిన్ కంటే ముందు మేము దీనిపై గొంతెత్తాం-కేటీఆర్, హరీష్ రావు**



మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ శ్రేణులు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదు అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాల్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదు అని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేపీసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం..

బీసీ రిజర్వేషన్ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లు కల్పించేలా బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోద ముద్ర పడింది. ఈ సందర్భంగా బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు. ఇక, బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు కల్పించడం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.. ఈ నిర్ణయం దేశానికే ఒక ఆదర్శం అన్నారు. ఇక, బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని పేర్కొన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించాం.. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. అసెంబ్లీలో బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగింది.. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దని కోరారు. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

కాగా, తెలంగాణ అసెంబ్లీ మంగళవారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా ఉదయం అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను బీసీ ఎమ్మెల్యేలు కలవనున్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు సభ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎంకి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పనున్నారు బీసీ ఎమ్మెల్యేలు.

# ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? : కేటీఆర్

ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా. దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని..

ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్‌కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు..

6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్‌కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి అని కేటీఆర్ సూచించారు.

రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది..

బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి, తన్వి యాదవ్‌లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు. రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వియాదవ్‌లకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? అని కేటీఆర్ నిలదీశారు.

తెలంగాణ రైజింగ్ కాదు.. తెలంగాణ ఈజ్ ఫాలింగ్..

రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. రూ. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్‌పూర్‌లో రేవంత్ రెడ్డి చెప్పిండు. రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణలో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# తప్పుమీది కాదు.. తప్పు ఈవీఎంలదే



ఏపీలో కూటమి సర్కార్ వ్యవహరిస్తున్న తీరుపై వైఎస్సార్‌సీపీ నేత , మాజీ మంత్రి ఆర్కే రోజా ధ్వజమెత్తారు. 'కూటమి' పాలనలో ఒక్కొక్క దానికి చరమగీతం పాడేస్తున్నారంటూ మండిపడ్డారు. మెడికల్ కాలేజీలకు మంగళం పాడేసిన కూటమి ప్రభుత్వం, భరోసా కేంద్రాలకు కూడా ఎత్తేస్తుందని, ఇప్పుడు ఇక బడుల వంతు అంటూ రోజా విమర్శించారు.

'మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారు, రైతు భరోసా కేంద్రాలను ఎత్తేస్తున్నారు.. ఇప్పుడు బడుల వంతు. అయినా..... 'విద్య ప్రభుత్వ బాధ్యత కాదు' అని ముందే మీరు చెప్పారు లెండి... తప్పు మీది కాదు.. తప్పంతా ఈవీఎంలదే !, ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా..?, గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా... ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండవచ్చా...?, బాగుందాయ్యా ... బాగుంది !అని... ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది!!' అని రోజా ఎద్దేవా చేశారు.

నగిరిలో పరామర్శ కార్యక్రమాల్లో మాజీ మంత్రి రోజా

ఆర్కే రోజా నగిరి పర్యటనలో భాగంగా వైఎస్సార్‌సీపీబాధిత కుటుంబాలను పరామర్శించారు. సోమవారం విజయపురం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీబాధిత కుటుంబాలను రోజా పరామర్శించారు. ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న నాయకులకు రోజా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. స్థానిక వైఎ?స్సార్ సీపీ నాయకులతో కలిసి ఆయా బాధిత కుటుంబాలను రోజా పరామర్శించారు.

# కేసీఆర్ పాలనలాగే రేవంత్ పాలన

అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వంతో పోటీ పడుతోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక వ్యాపారం, లిక్కర్ దోపిడీ, అక్రమ భూముల వ్యవహారం, భూముల అమ్మకాలు, అప్పులు చేయడం, అహంకారపూరిత వ్యవహారశైలి గత బీఆర్ఎస్ పాలన తరహాలోనే ఇప్పుడూ ఉందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలుచేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు.

ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లో రూ.152 లక్షల కోట్లు అప్పు చేసిందని గుర్తుచేశారు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేయటంలో గత బీఆర్ఎస్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్‌కు తేడా లేదని విమర్శించారు.

నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరి వారి దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, డీలిమిటేషన్‌ను బూచిగా చూపించి తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# తులం బంగారం ఎక్కడ..? రేవంత్ రెడ్డిని నిలదీసిన ఎమ్మెల్సీ కవిత

పేదింటి ఆడబిడ్డల వివాహానికి కళ్యాణమస్తు స్కీం కింద తులం బంగారం ఇస్తామన్న హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలుపుకోలేకపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని రేవంత్ రెడ్డి పలుమార్లు చెప్పారు. అది అబద్ధమని శాసనమండలి సాక్షిగా బయటపడింది. కళ్యాణమస్తు పథకం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. కళ్యాణమస్తు పథకం గురించి మేం అడిగిన ప్రశ్నకు ఆ పథకాన్ని ప్రవేశపెట్టే ఆలోచన లేదని కౌన్సిల్ సాక్షిగా సమాధానం చెప్పారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూన్నారు అని కవిత ధ్వజమెత్తారు.

మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ఆడపిల్లలకు అండగా కేసీఆర్ నిలబడ్డారు. తల్లిదండ్రులకు అండగా పాప పుట్టినప్పటి నుండి పెళ్లి అయ్యే వరకు కేసీఆర్ వారికి వెన్నుదన్నుగా నిలిచారు. మహిళ వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలుస్తాడు. నిన్న అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల దురుసుగా మాట్లాడారు అది చీకటి రోజుగా భావిస్తున్నామని కవిత పేర్కొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లేఖ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ప్రధానిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరుతూ సోమవారం ఆయన లేఖ రాశారు. తెలంగాణలోని కాంగ్రెస్, భారాస, భాజపా, ఎంఐఎం, సీపీఐ ప్రతినిధులతో వచ్చి కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు శాసనసభ ఆమోదించిన విషయాన్ని లేఖలో తెలిపిన సీఎం.. ఆ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు కావాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా తీసుకొచ్చిన రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ సోమవారం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

# కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పరిపాలనపై పట్టు ఉన్నట్లా

తనకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారని.. కేబినెట్ నుంచి మంత్రులను తొలగిస్తేనే పట్టు ఉన్నట్లా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారులను తొలగించి.. బదిలీలు చేస్తేనే.. పరిపాలనపై పట్టు సాధించినట్లా అని ప్రతిపక్షాలను ఆయన నిలదీశారు. అన్నింటిని సరిదిద్దుకుంటూ వెళ్లడమే తన విధానమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వంపై అందరికీ నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఆయన కుండ బద్దలు కొట్టారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.6 వేల కోట్లతో ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు సాయంగా ఉంటుందని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 10 నెలల్లోనే 57,924 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని వివరించారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే ఇన్నీ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం దేశంలోనే లేదని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డల ఆత్మగౌరవం నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు త్వరలోనే 1.20 కోట్ల చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకే.. పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 29,550 పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం.. ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా రైతులకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశామని.. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు సైతం పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారా చేసిందన్నారు.

కానీ తాము దుబారా ఖర్చులు తగ్గిస్తూ.. అప్పులు చెల్లిస్తున్నామని చెప్పారు. నిత్యవసర ధరల నియంత్రణలో దేశంలోనే ముందున్నామని చెప్పారు. జీఎస్టీ వసూళ్లలో దేశంలోనే తెలంగాణ ముందుందని గుర్తు చేశారు. ఇక ఇసుక విక్రయంలోనే రోజు వారీ ఆదాయం రూ. 3 కోట్లు పెరిగిందన్నారు. అబద్దాల పునాదులపై తాము ప్రభుత్వాన్ని నడపట్లేదన్నారు. దేశంలోనే ఇప్పటి వరకు ఎక్కడా కులగణన జరగలేదని గుర్తు చేశారు. దేశమంతా కుల గణన జరగాల్సిన అవసరం ఉందని.. దాని ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం రాష్ట్రంలో ధర్నాలు జరిగేవన్నారు. గత పదేళ్లలో ఒక్క గ్రూప్-1 పరీక్ష సైతం నిర్వహించలేదని గుర్తు చేశారు. ఇక రూ.6 వేల కోట్లతో ఇలాంటి పథకాన్ని ఎవరూ ప్రారంభించలేదన్నారు. ఒక్కో నియోజకవర్గంలో 5 వేల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో ఫలితాలు పారదర్శకంగా ఉన్నాయన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల వరకు రాయితీతో రుణాలు అందిస్తుంది. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు మంజూరు చేస్తారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో రుణాలు అందజేయనుంది. ఈ పథకంలో దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 5వ తేదీ. ఏప్రిల్ 6 నుంచి మే 31 వ తేదీ వరకు దరఖాస్తులను పరిశీలిస్తారు. జూన్ 2 వ తేదీన రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది.

# యాదాద్రి డీసీపీ ని కలిసిన దాసరి తిరుమలేష్, బర్రె సుదర్శన్



మోత్కూర్ 17మార్చ్ ( క్రాంతి న్యూస్ ):జిల్లా కేంద్రంలోని డీసీపీ ఆఫీస్ లో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ గా వచ్చిన అక్షాంశ్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్క అందచేసి జిల్లాలోని పెండ్డింగ్ ఎస్సి ఎస్టీ కేసుల పై మరియు ఎస్సి ఎస్టీ కేసుల పరిహారాల అంశాలతోపాటు పలు విషయాలు చర్చించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ బర్రె సుదర్శన్

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక



మోత్కూర్ 17మార్చ్ ( క్రాంతి న్యూస్ )మోత్కూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యార్థులు పాఠశాలలో గడిపిన అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తమకు పాఠశాలలో అందించిన విద్య, విలువలు, ఉపాధ్యాయుల ప్రేమాభిమానాలను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, నృత్యాలతో కళాత్మక ప్రతిభను ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యంపై అవగాహన

## కొండగడపలో దంత వైద్య శిబిరం



మోత్కూర్ 17మార్చ్ క్రాంతి న్యూస్

ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కొండగడపలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. కామినేని దంత వైద్యశాల, నార్కెట్ పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి, నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో దంత వైద్యులు డాక్టర్ . ప్రణవ్, డాక్టర్. కోమలి, డాక్టర్. రుత్విక్, డాక్టర్. సాయినాథ్ పాల్గొని విద్యార్థులకు దంత సంరక్షణపై కీలకమైన సూచనలు అందించారు. వైద్యులు ఈ సందర్భంగా నిత్య జీవనంలో నోటి పరిశుభ్రతను, తక్కువ ఖర్చుతో దంత సంరక్షణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి రోజు బ్రషింగ్ చేయడం, తీపి పదార్థాల వినియోగాన్ని తగ్గించడం, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండి, వారి దంత ఆరోగ్యంపై అవగాహన పెంచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం . శ్యామల, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, గూడెల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలి

## డిఆర్డిఏ-సెర్ప్ ఏపిఎం లు వేణు, కిరణ్



**వర్ధన్నపేట, 17 మార్చి (క్రాంతిన్యూస్):** మానవ అక్రమ రవాణా పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సెర్ప్ ఏపిఎం వీర్ల వేణు ట్రైనర్ రాయపర్తి ఏపీఎం కిరణ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో బృందావన మండల సమైక్య కార్యాలయంలో ప్రతినిధులకు, వివో ఏ లకు (హ్యూమన్ ట్రాఫికింగ్) మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాయపర్తి ఏపిఎం కిరణ్, వర్ధన్నపేట ఏపీఎం వేణులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొంతమంది మోసపూరితమైన వ్యక్తులు మాయ మాటలతో అమాయకులను టార్గెట్ చేసి, బాండెడ్ లేబర్‌గా, సెక్స్ వర్కర్లుగా మార్చుతున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిస్సహాయులైన పేదలను వారి అవసరాలను ఆసరా చేసుకుని ఉద్యోగ అవకాశాల పేరుతో మహిళలు, బాలికలను డబ్బు ఏరా చూపి వివిధ నగరాలలో అమ్ముతున్నట్లు తెలిపారు. చిన్నారులను కిడ్నాప్ చేసి బిక్షటన చేయిస్తున్నారని, కొందరు అవయవాల మార్పిడికి, మరికొందరు లైంగిక అవాంఛ తీర్చుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మానవ అక్రమ రవాణా నిర్మూలించుటకు మహిళలందరూ సంకటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల సమైక్య ప్రతినిధులు అరుణ పల్లవి సునీత, రజిత, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, వివిధ గ్రామాల వివోల ప్రతినిధులు కట్ట రజిత, శ్వేత, నజీమా, అనిత సరిత, మౌనిక, పద్మ మంజుల, శోభ వివోఏలు హైమా, బిర్రు దయాకర్, పద్మ రమ కవిత కత్తి స్రవంతి శోభ సుభద్ర ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి మురళి తదితరులు పాల్గొన్నారు.

# దోమల మందు పిచికారీ



**పర్వతగిరి, 17 మార్చి(క్రాంతిన్యూస్:** దోమల నివారణకు ప్రత్యేక అధికారి మాలోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పర్వతగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో దోమల నివారణకు మందు పిచికారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల నేతలు స్పందించాలి - ట్రెంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కస్నా నాయక్



**పర్వతగిరి, 17 మార్చి (క్రాంతిన్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఉద్యోగుల డీఏలు, పెండింగ్ బిల్లులపై మాట్లాడిన తీరుపై ఉద్యోగ సంఘాల నేతలు స్పందించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్యా కస్నా నాయక్ పత్రిక ముఖంగా కోరారు. అనంతరం కస్నా నాయక్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యోగుల డీఏలు, పెండింగ్ బిల్లుల గురించి అడుగొద్దు, వేతనాలు 1వ తేదీన ఇవ్వడమే గగనంగా ఉందని, అదికూడారిజర్వ్ బ్యాంక్ లో చే బదులు తీసుకొని ఇస్తున్నామని స్పష్టంగా చెప్పినా తీరుపై ఉద్యోగ సంఘాల జేఏసీ అని చెప్పుకునే నాయకులు, చైర్మెన్ లు స్పందించకుండా ఇప్పుడు ఏం చేస్తున్నారని, ఎక్కడ ఉన్నారని విమర్శించారు.ఏ రాష్ట్రంలోనైనా ఇన్ని విధాలా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయా ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు.ఇప్పటికైనా అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలతో సమన్వయం చేసుకొని ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పీఆర్సీ , ఫిట్ మెంట్ అడగాలని సూచించారు. అలాగే జీపీఎఫ్ లోన్ అంటే పిల్లల పెళ్లిలకు, ఇల్లు కట్టుకోవడానికి, పిల్లల చదువులకు పెట్టుకునే లోన్ ఉద్యోగి సొంత కష్టార్జితమని చెప్పారు. అయినా ఆ రుణాలు కూడా ఇవ్వడం లేదని, సరెండర్ లీవ్, ఇతర బిల్లులు కూడా ఇవ్వడం లేదని, మరి ఇలాంటప్పుడు ఉద్యోగుల కుటుంబాలు ఎలా గడుస్తాయో ఆలోచించాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రజలతో పాటు ఉద్యోగులకు రావాల్సిన అన్ని బిల్లుల గురించి కూడా పునరాలోచించి ఉద్యోగులకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని కస్నా నాయక్ విజ్ఞప్తి చేశారు. ప్రజల మేలు కోసం ప్రభుత్వాలు నడుపుతారు, కానీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలకపాత్ర వహిస్తారని చెప్పారు.అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోనే దుస్థితి నెలకొందన్నారు. మరి అలాంటప్పుడు ఎందుకు ఉద్యోగులపై ఇంత వివక్ష అని, సంక్షేమ పథకాలకు తెచ్చిన విధంగా ఉద్యోగులకు కూడా అలాగే తెచ్చి ఇవ్వవచ్చు కదా అని కోరారు. జేఏసీ నాయకులు ప్రభుత్వంతో చర్చించి ఉద్యోగులకు రావాల్సిన అన్ని బెన్ ఫిట్స్ ను కూడా ఇప్పించాలని ఆయన హెచ్చరించారు.

# అప్త మిత్రుడు సోమేశ్వరరావు అకాల మరణం పట్ల తీవ్ర భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి దయన్న



**ఐనవోలు, 17 మార్చి (క్రాంతిన్యూస్):** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం ఐనవోలు మండలం పంథిని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి. సోమేశ్వర్ రావు అనారోగ్యం తో అకాలమరణం చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పంథిని లోని వారి స్వగృహానికివెల్లి సోమేశ్వరరావు పార్థివ దేహానికి పూల మాల వేసి తీవ్ర భావోద్వేగానికి గురై కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, శోక సంద్రంలో నివాళులర్పించారు. అర్బన్ కో. ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్ రావు పార్థివా దేహము కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బీజేపీ మండల,గ్రామ సీనియర్ నాయకులు కరిమిళ్ల పూర్ణచందర్ రావు, పిన్నింటి సుధాకర్ రావు, అర్షనపల్లి రాంగోపాల్ రావు, పిన్నింటి అమరేందర్ రావు, రాంనగర్ మాజీ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ మండల సత్యం కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దుర్గమ్మ తల్లి ఉత్సవాలకు 15000 ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, 17 మార్చి (క్రాంతిన్యూస్):** మండల కేంద్రము పరిది లోని గుబ్బడి తండాలో దుర్గమ్మ తల్లి ఉత్సవాలను నిర్వహించ నున్నారు.స్థానిక నాయకుల వినతితో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు.. %ూ==% ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుర్గమ్మ తల్లి ఉత్సవాలకు ఎస్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 15000 రూపాయలు ఆర్థిక సహాయం. అందించారు. ఈ సహాయం ను సోమవారం కమిటీ సభ్యులకు SRR ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి స్థానిక పార్టీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత మంది సామాన్యులు మోసపోయాక ప్రభుత్వ భూములను కాపాడుతారు.

## ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.

**కుత్బుల్లాపూర్ 17 మార్చి (క్రాంతిన్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో నేడు సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు ని కలిసి గాజులరామారంలో కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి వివరించి గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర అయినప్పటికీ గాజులరామారంలో జరిగిన కబ్జాల పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తిరిగి సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని దీనికి కారణం రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొనసాగుతున్నాయని, కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలను డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ కి వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని,అదేవిధంగా పేద ప్రజలు కూడా సంతోషపడతారని కావున దీనిపైన ఏదో ఒక రకమైనటువంటి చర్యలు కచ్చితంగా తీసుకోవాలని వారు కలెక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా ఆ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని అవి కచ్చితంగా ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయని అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు ఇచ్చి స్థలాలు తీసుకొని మోసపోవద్దని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహా రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు, తదితరులు పాల్గొన్నారు.




# ఏపీకి వస్తోన్న రెండు ప్రముఖ ఐటీ దిగ్గజ కంపెనీలు.. అక్కడే ఏర్పాటు, మంత్రి లోకేష్ కీలక ప్రకటన

**-మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు**

**-ఏపీకి కొత్తగా ఐటీ కంపెనీలు రాబోతున్నాయి**

**-రెండు దిగ్గజ కంపెనీలు ఏర్పాటవుతాయి**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి ఐటీ కంపెనీలను తీసుకొచ్చే పనిలో ఉంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో కంపెనీలను ఏర్పాటు చేయాలని కోరారు.. వారి నుంచి సానుకూల స్పందన వచ్చింది. అయితే ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ శాసనమండలిలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రానికి రెండు ప్రముఖ ఐటీ కంపెనీలు వస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నామని.. రాబోయే రోజుల్లో ఐటీ రంగంలో సంచలన ప్రకటనలు ఉంటాయన్నారు మంత్రి నారా లోకేష్.

దావోస్‌లో కాగ్నిజెంట్‌తో పాటు మరికొన్ని ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరిపామని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. 'కాగ్నిజెంట్‌కు సంబంధించి త్వరలోనే సానుకూల ప్రకటన రాబోతోంది. గత ప్రభుత్వ హయాంలో ఖాళీగా ఉంచిన మిలీనియం టవర్స్‌లో టీసీఎస్ త్వరలో కార్యకలాపాలను ప్రారంభిస్తుంది. వారికి సొంత భవనాల నిర్మాణానికి భూములు కేటాయిస్తాం. ఐటీ కంపెనీలను రాష్ట్రం నుంచి గత ప్రభుత్వం తరిమేసింది. 2019లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఒక ఫార్చ్యూన్-500 కంపెనీ యజమానిపై పార్లమెంటులో ఆరోపణలు చేశారు. దీంతో ఆ కంపెనీ విశాఖపట్నంలో పెట్టుబడుల ప్రతిపాదనను ఉపసంహరించుకుని పారిపోయింది' అన్నారు లోకేష్.

విశాఖపట్నంలో ఉన్న ఐటీ పార్క్‌లో 54 కంపెనీలకు 295.68 ఎకరాల భూమిని కేటాయించామని శాసనమండలిలో మంత్రి లోకేష్ తెలిపారు. ఇప్పుడు ఆ 54 కంపెనీల్లో.. 41 కంపెనీలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. 'రాష్ట్రానికి ఐటీ రంగం చాలా కీలకమైంది.. టాప్-100 డెవలపర్స్, ఐటీ కంపెనీలు, బీపీవోలు.. ఫార్చ్యూన్-2500 కంపెనీలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. భూముల కేటాయింపులో అనవసర నిబంధనలతో కంపెనీలను ఇబ్బంది పెట్టే ఆలోచన లేదు. వేరువేరు అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రోత్సాహకాలు అందిస్తాం. టీసీఎస్, కాంద్యుయెంట్, విప్రో, ఇన్ఫోసిస్, డెలాయిట్ వంటి సంస్థలకు ఒకరకమైన కేటాయింపులు ఉంటాయి. కొంత భూమిని ఇంటిగ్రేటెడ్ యాక్టివిటీ, ఫుడ్ కోర్ట్స్, బేసిక్ రిటైలింగ్ యాక్టివిటీస్ కోసం కంపెనీలకు కేటాయిస్తాము' అన్నారు.

రాబోయే రోజుల్లో ప్రభుత్వ యూనివర్శిటీల్లో పాలనాపరమైన సౌలభ్యం కోసం ఏకీకృత చట్టం తీసుకురావాలని నిర్ణయించినట్లు లోకేష్ తెలిపారు. ప్రైవేట్ యూనివర్శిటీల చట్టానికి సవరణ చేయాల్సిన అవసరం ఉందని.. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం, నెల్లూరులో క్రియా, విజయనగరంలో సెంచూరియన్ యూనివర్శిటీలు ఏర్పాటయ్యాయి అన్నారు. బ్రౌన్ ఫీల్డ్ యూనివర్శిటీలకు ప్రాధాన్యత కల్పించడంతో మోహన్‌బాబు, గోదావరి గ్లోబల్, ఆదిత్య వర్శిటీ, అన్నమాచార్యులు ఏర్పాటయ్యాయని తెలిపారు. అమరావతిలో బిట్స్ ఏర్పాటు చేస్తారన్నారు. అలాగే ఏఐ, హ్యూమనాయిడ్స్, డీప్‌టెక్ సంస్థలు నెలకొల్పుతాము అన్నారు మంత్రి నారా లోకేష్.

# ఏపీలోని ఆ మూడు నగరాల్లో కొత్త లులు మాల్స్..

**ఆంధ్రప్రదేశ్‌లో లులు గ్రూప్ పెట్టుబడులు**

**మూడు నగరాల్లో లులు మాల్స్ ఏర్పాటు**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులపై ఫోకస్ పెట్టింది.. ఈ క్రమంలో లులు మాల్స్‌ను కూడా ఏర్పాటు చేయున్నారు. రాష్ట్రంలో విశాఖపట్నంతో పాటుగా అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటుకు లులు సంస్థ సానుకూలంగా ఉంది. విశాఖపట్నంలో లులు మాల్ ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలియజేసింది. విశాఖపట్నంతో పాటుగా అమరావతి, తిరుపతిల్లోనూ మాల్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థను ప్రభుత్వం తెలిపింది. లులు గ్రూప్ అమరావతి, తిరుపతిలో మాల్స్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ భేటీలో ప్రస్తావించారు.

వాస్తవానికి 2014-19 మధ్య అధికారంలో ఉన్న అప్పటి టీడీపీ ప్రభుత్వం కృషితో విశాఖపట్నంలో లులు మాల్ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. లులు మాల్ కోసం నగరంలోని సాగరతీరంలో ప్రభుత్వం స్థలం కూడా కేటాయించింది. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థలాన్ని వెనక్కు తీసుకున్నారు.. ఆ తర్వాత లులు మాల్ ఏర్పాటు చేయలేదు. ఆ తర్వాత లులు మాల్ ఏపీకి రావడానికి ఇష్టపడలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లులుతో సంప్రదింపులు జరిపారు.. దీంతో మళ్లీ రాష్ట్రానికి వచ్చేందుకు లులు అంగీకారం తెలిపింది. విశాఖపట్నంలో మాల్ ప్రతిపాదనకు ఇటీవల రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు గ్రీన్స్ సిగ్నల్ ఇచ్చింది.. తాజాగా కేబినెట్ ఇప్పుడు ఆమోదం తెలిపింది.

మరోవైపు రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల్ని ప్రారంభించాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ పనుల్ని ప్రారంభించనున్నట్టు కేబినెట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆయనను ఆహ్వానించేందుకు మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళుతున్నట్లు చెప్పారు. రాజధానిలో చేపట్టబోయే వివిధ పనులకు కేబినెట్ ఆమోదం తెలియజేసిన సమయంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. అలాగే ఉపాధ్యాయుల బదిలీల్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు చంద్రబాబు. ఇండోసోల్ సంస్థ సోలార్ ప్యానల్స్ మ్యానిఫ్యాక్చరింగ్ పరిశ్రమ ఏర్పాటుకి అనుమతివ్వడంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. మరోవైపు రాష్ట్రంలో చేనేతల ఇళ్లకు నెలకు 200, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వైఎస్సార్ కడప జిల్లాగా ఉన్న పేరును గత ప్రభుత్వం వైఎస్సార్ జిల్లాగా మార్చగా.. ఇప్పుడు వైఎస్సార్ కడప జిల్లాగా మార్చే ప్రతిపాదనకు అంగీకారం తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. సోమవారం కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎంను పవన్ ప్రత్యేకంగా కలిశారు. సుమారు అరగంట పాటు తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ. 5,530.62 కోట్లతో సవరించిన అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ వ్యయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వాటా భరించనున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడంతో పనులు అటకెక్కాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరిగి దృష్టి సారించింది. రాష్ట్ర జలవనరుల శాఖలో 126 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల(డీఈఈ)కు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఈఈ)గా అడ్‌హాక్ పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తిరుమల శ్రీవారి దర్శనానికి మార్చి 25, 30న వెళుతున్నారా..

**-తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక**

**-వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసిన టీటీడీ**

**-ఈ నెల 25, 30న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు**

తిరుమల శ్రీవారి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఉగాది ఆస్థానం కారణంగా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 30న విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాదిని పురస్కరించుకుని.. టీటీడీ శ్రీవారి ఆలయంలో మార్చి 25న కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించనుంది. ఈ కారణంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో నిర్వహించే అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. అలాగే మార్చి 30 ఆదివారం నాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని.. సహస్ర దీపాలంకార సేవ మినహా అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు టీటీడీ తెలిపింది. తిరుమల దర్శనాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 25, 30 తేదీలలో ప్రోటోకాల్ పరిధిలోని వీఐపీలకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉంటాయి. మార్చి 24న, అలాగే మార్చి 29న వీఐపీ బ్రేక్ దర్శనాలకి సంబంధించి ఎటువంటి సిఫార్సు లేఖలను స్వీకరించమని టీటీడీ భక్తుల్ని అలర్ట్ చేసింది. ఈ అంశాలని భక్తులు దృష్టిలో ఉంచుకొని సహకరించాలని టీటీడీ కోరింది.

తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ గోదా అమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం అష్టబంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 7:30 నుంచి 8:30 గంటల వరకు కుంభ ప్రదక్షణ, ఉదయం 9.45 నుంచి 10.25 గంటల మధ్య వృషభ లగ్నంలో కళావాహనము అక్షతారోహణం మహా సంప్రోక్షణ నిర్వహించారు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు "బాలాలయం" సంప్రోక్షణ నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ఆలయంలోని ముఖ మండపంలో నమూనా ఆలయం ఏర్పాటు చేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేశారు.

తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్స్ లేఖలపై టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టిటిడి కల్పించనుంది. ఈ విధానం మార్చి 24 నుండి అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుండి సిఫార్సు లేఖలను ఆది, సోమ, వారాల్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది. (సోమ, మంగళవారం దర్శనాలకు గాను) అదేవిధంగా రూ. 300 దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని (ఏ రోజు కా రోజు దర్శనం) తెలియజేయడమైనది. (ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 06 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుంది)' అని టీటీడీ తెలిపింది.



**వివేకా హత్య కేసు.. అప్రూవర్ దస్తగిరి భార్యపై**

# ఇద్దరు మహిళల దాడి..


**షాబానా ఏమన్నారంటే..?!**



ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి భార్య షాబానాపై దాడి జరిగింది. ఆమె శనివారం రాత్రి పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం మల్యాలలో బంధువుల ఇంటికెళ్లారు. ఈ సంగతి తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా భావిస్తున్న ఇద్దరు మహిళలు ఉద్దేశపూర్వకంగా ఆ ఇంట్లో చొరబడి తనపై పథకం ప్రకారం దాడి చేశారని షాబానా ఆరోపించారు. ఏడాదిలోపు దస్తగిరిని నరికేస్తామని బెదిరించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. ఈ సంగతి తెలుసుకుని అక్కడికి చేరుకున్న దస్తగిరిపైనా సదరు మహిళలు దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. 'జగన్, అవినాష్ రెడ్డిలకు వ్యతిరేకంగా దస్తగిరి మాట్లాడతారా?' అంటూ విచక్షణా రహితంగా కొట్టారని ఆమె తెలిపారు.

'మల్యాల గ్రామ వాసులు శంషున్, పర్వీన్‌ను ఎవరు పంపితే నాపై దాడి చేశారో పోలీసులే తేల్చాలి. రంగన్న చనిపోయాక నా భర్తనూ చంపాలని చూస్తున్నారు. ఇద్దరు మహిళలూ పదేపదే అవినాష్ రెడ్డి పేరు ప్రస్తావించారు. శనివారం సాయంత్రం ఘటన జరిగితే ఇప్పటి వరకూ పోలీసులు కేసు నమోదు చేయలేదు' అని షాబానా ఆవేదన వ్యక్తం చేశారు.

**శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే భక్తులకు దేవస్థానం అలెర్ట్..!**



శ్రీశైలం : భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువుదీరిన శ్రీశైలానికి వెళ్లే భక్తులకు అధికారులు కీలక సూచనలు చేశారు. శ్రీశైల మహా క్షేత్రానికి వచ్చే యాత్రికులు నకిలీ వెబ్‌సైట్స్‌ను ఆశ్రయించి మోసపోవద్దని ఈవో శ్రీనివాసరావు సూచించారు. ఇటీవల దేవస్థానం నిర్వహిస్తున్న వసతి సముదాయాల పేరుతో మూడు నకిలీ వెబ్‌సైట్ కారణంగా పలువురు యాత్రికులు మోసపోయినట్లుగా తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు, ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించిందన్నారు. వసతిని, దర్శనం, ఆర్జిత సేవలు, స్పర్శదర్శనం కోసం టికెట్లను భక్తులు దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ srisailadevasthanam.org లేదంటే.. ఏపీ దేవాదాయశాఖకు చెందిన aptemples.ap.gov.in వెబ్‌సైట్స్‌ని మాత్రమే వినియోగించాలని.. ఇతర సైట్స్‌ని నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఆమోదించిన, దేవస్థానం నిర్వహిస్తున్న అధికారిక వెబ్‌సైట్స్‌లో ఖచ్చితమైన సమాచారం ఉంటుందని.. అందులోనే టికెట్లు తీసుకోవలని కోరారు. వసతి గదుల నమోదు, ఆర్జితసేవా టక్కెట్లు, స్పర్శ దర్శనం, శీఘ్ర అతిశీఘ్ర దర్శనం, విరాళాలు అన్నీ అందుబాటులో ఉంటాయని చెపపారు. అవసరమైతే దేవస్థానం కాల్ సెంటర్ 833901351/52/53 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఎవరైనా క్షేత్ర పరిధిలో వసతి గదులు, దర్శనం టికెట్లు ఇప్పిస్తామని దగ్గరకు వచ్చే దళారులపై ఫిర్యాదు చేయాలని కోరారు.

# పక్కకు జరిగిన రైల్వే ట్రాక్..

**అనకాపల్లిలో తప్పిన రైలు ప్రమాదం**



అనకాపల్లి: అనకాపల్లి జిల్లా విజయరామరాజుపేటలో ఘోర రైలు ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి క్వారీ రాళ్లను తీసుకెళ్తున్న ఓ లారీ అనకాపల్లి-విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి కింది నుంచి వెళ్లూ సేఫ్టీ గడ్డర్‌ను ఢీకొట్టింది. దీంతో రైల్వే ట్రాక్ పక్కకు జరిగింది. అదే సమయంలో ఆ మార్గంలో వస్తున్న గూడ్స్ రైలు వచ్చింది. అయితే ట్రాక్ పక్కకు జరిగిన విషయాన్ని గుర్తించిన లోకోపైలట్ వెంటనే రైలును నిలిపివేశారు. దీంతో ప్రమాదం తప్పింది.

ఈ ఘటనతో విజయవాడ-విశాఖపట్నం మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహబూబ్‌నగర్, గోదావరి, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కొద్దిసేపు నిలిపివేశారు. కశింకోట వద్ద గోదావరి, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లను, ఎలమంచిలిలో మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపివేశారు. కొంత సమయం తర్వాత మరో ట్రాక్ పైనుంచి రాకపోకలను పునరుద్ధరించారు. దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌కు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు.

కాగా, అనకాపల్లిలో గతకొంతకాలంగా క్వారీ లారీలు బీభత్సం సృష్టిస్తున్నారు. పరిధికి మించి లారీల్లో రాయిని తరలిస్తుండగంతో తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఆదివారం ఓ క్వారీ లారీ ఎల్ఐసీ ఏజెంట్‌ను ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందారు. ఓవర్‌లోడ్ కారణంగా గ్రామాల్లో రోడ్లు ధ్వంసమవుతున్నాయి.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థి

## అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం ,17 మార్చి (క్రాంతిన్యూస్ ):రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 6వ తరగతి చదువుతున్న ఠాగూర్ మని చంద్ర ఈనెల 16 తేదీ ఉర్దూగర్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఓపెన్ టైక్వాడూ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో సబ్ జూనియర్స్ అండర్ 12 ఇయర్స్ కాటా ఈవెంట్ విభాగంలో స్వర్ణం పతాకం సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఠాగూర్ మని చంద్ర ని అభినందించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

# నిరుద్యోగ యువతకు శుభ వార్త




రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. "నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి. పారదర్శకంగా ఉండాలి. అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.

ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం.

రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం.

రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.




# పోడు పట్టాలు మంజూరు చేయాలి

డుంబ్రిగూడ,17 మార్చి (పబ్లిక్ న్యూస్ ): డుంబ్రిగూడ మండలంలోని సాగర పంచాయతీ పరిధి అడపవలసలో గిరిజన రైతులకు పోడు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కమిటీ పిలుపుమేరకు సోమవారం అడపవలసలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో అధ్యక్షులు, కార్యదర్శిలతోపాటు గిరిజన రైతులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ..... అడపవలస గ్రామంలో రైతులకు పోడు పట్టాలతో పాటు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# దాతల సహకారంతో LED TV వితారణ

చిన్న చింతకుంట ,17 మార్చి ((క్రాంతిన్యూస్ ):విద్య అభివృద్ధి కోసం 2 లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన వ్యాపార వేత్త సల్గుటి విష్ణు వర్ధన్ రెడ్డి (రెడ్డి బీడీ యజమాని)చిన్న చింతకుంట విద్యా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో యుపిఎస్ స్కూల్ సంత బజార్ లో దాతల సహకారంతో LED TV డిజిటల్ బోర్డు ను దాతా సల్గుటి విష్ణు వర్ధన్ రెడ్డి ప్రారంభించారు అనంతం ఆయన మాట్లాడుతూ విద్య అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు విద్య విషయంలో ఎలాంటి తారతమ్యం లేకుండా సహకరించాలని ఆయన కోరారు

ఆయన సోంత నిదిలనుండి నుంచి 2.లక్షల రూపాయలు ను అందించారు ప్రైవేటు స్కూల్ దీటుగా ప్రభుత్వం బడులు ఎదగాలని MEO మురళీకృష్ణ ను ఆయన కోరారు అనంతరం దాతా లను శాలువాలతో సన్మానించారు ఈకార్యక్రమంలో విద్య అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఎస్.సుధాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు వజిర్ బాబు, బత్తుల బాలరాజు,బాలేష్ గుప్త, యాకోబు, మహమూద్,ప్రతాప్,ఖాజమైనోదిన్,రిజ్వాన్, సల్లాఉద్దిన్,కుర్వ శంకరయ్య,కాంత రెడ్డి, అహ్మద్, ఉపాద్యాయులు పాల్గొన్నారు




# పర్యావరణం పదిలం-పదిలం



ఈ మార్చి నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. వేసవి తన ప్రతాపాన్ని క్రమంగా చూపిస్తోంది. పలుచోట్ల ముఖ్యంగా పారిశ్రామిక, కోల్బెల్ట్ ప్రాంతాలలో హెచ్చు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రాబోవు ఏప్రిల్ మే (రోహిణి కార్తె) లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందోననే గుబులు పుడుతుంది. ఈసారి వేసవి తీవ్రత మరింతగానే ఉండనున్నట్లు పర్యావరణవేత్తలు, వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవి తీవ్రత క్రమంగా పెరగడానికి స్వయంకృత పనులే. పర్యావరణ సమతుల్యత పట్ల అవగాహన లేకుండా ప్రవర్తించడం వలన గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో క్రమంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పర్యావరణ సమతుల్యత లేమి, మితిమీరిన కార్బన్ ఉద్గారాల వినియోగం, చెట్లను నరకడం, వాటిని సంరక్షించలేక పోవడమే ఇందుకు ప్రధాన కారణాలు. నగరీకరణత కాంక్రీట్ జంగల్గా మారుతుండడంతో అసలు ఆడువులు కనుమరుగుతున్నాయి. ఫలితంగా ఈ వేసవి తీవ్రత హెచ్చరిల్లుతోంది. పర్యావరణం, పుడమి గూర్చి ఏమాత్రం పట్టించుకోకుండా స్వార్థపూరిత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురిస్తోంది.

కార్బన్ ఉద్గారాల వినియోగం రోజురోజుకీ క్రమంగా పెరిగిపోవడంతో వాతావరణం వేడెక్కుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే, మంచు ప్రాంతాల్లో, ధ్రువ ప్రాంతాల్లోని మంచు కరిగి సముద్రపు నీటి మట్టాలు పెరగడంతో అనేక రీతుల్లో ఇబ్బందులకు గురికావల్సి వస్తుంది. చెట్లను విరివిగా నాటడం సంరక్షించడం అనేవి తక్షణ కర్తవ్యాలు. లేనిచో పర్యావరణ ప్రతికూల పరిస్థితులను, అతివృష్టి, అనావృష్టిలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ వేసవి తీవ్రత మరింత ఉండనున్నదనే పరికల్పన మేరకు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. "ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్"! అందరూ తమ తమ ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తూ కొన్ని సాధారణ సూచనలు గూర్చి తెలుసుకుంటూ ఆచరిస్తే శ్రేయస్కరం.

చిన్నారులను, వృద్ధులను ఎండలో తిరగనీయక నీడ పట్టునే ఉంచాలి.

బయటకు వెళ్తే కళ్ళకు చలువ అద్దాలు, టోపీ ధరించాలి.

ముదురు రంగులతో, మందంగా ఉండే దుస్తులకన్నా తెల్లని లేత రంగుల్లో పల్చని కాటన్ వస్త్రాలు సౌకర్యంగా ఉంటాయి.

చెమట రూపంలో శరీరంలోని నీటిని కోల్పోతుంటాం. కాబట్టి తరచూ మంచినీటిని ఎక్కువ మోతాదులో స్వీకరించాలి.

కృత్రిమంగా లభించే రకరకాల పానీయాల కంటే సహజంగా లభించే కొబ్బరి బొండం, నిమ్మరసం, మజ్జిగ లాంటివి సేవించడం ఉత్తమం.

ప్రయాణాలను పగటి వేళలో కాకుండా ఉదయపు వేళల్లో, సాయంత్రం తర్వాత చేస్తే మంచిది.

పగలే ప్రయాణాలు చేయవలసి వస్తే, తరచూ మంచినీరు తాగుతూ ఉల్లిపాయ వాసన చూస్తే వడదెబ్బ నుండి తప్పించుకోవచ్చు.

రోజుకు రెండుసార్లు స్నానం చేయడం వలన పరిశుభ్రతను పాటించడంతోపాటు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోవచ్చు.

షాపింగ్ ఇతరత్రా పనులను సాధ్యమయ్యే రీతుల్లో, నీడలో, ఉదయపు వేళ, సాయంత్రపు వేళల్లో నిర్వహిస్తే మంచిది.

మాంసాహారం, మసాలాలు, ఫ్రై లాంటి ఆహార పదార్థాల కంటే తాజా కూరగాయలు, ఆకుకూరలను స్వీకరించడం మంచిది.

పగటి ప్రయాణాల కంటే రాత్రి ప్రయాణాలే మంచిది.

ఎండలో బయట తిరిగి వచ్చిన వెంటనే చల్లని నీరు త్రాగకుండా కాస్త నిమ్మలించి సేద దీరిన తర్వాత త్రాగడం మంచిది.

ఎండలో, నడిచే సమయంలో, పనిచేసే క్రమంలో తలపై గుడ్డ/టోపీ ధరించడం మంచిది.

ఎండ తీవ్రతకు తలనొప్పి, తల తిరగడం, జ్వరం వంటివి గమనిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి.

ఉదయపు ఉపాహారంగా పెరుగన్నం-ఉల్లిగడ్డతో సేవిస్తే ఉపయుక్తంగా ఉంటుంది.

ఇవన్నీ ముందస్తు జాగ్రత్తలు మరియు ఉపయోగకర సూచనలు మాత్రమే. కానీ ముఖ్యంగా ప్రతివారు పర్యావరణ పరిరక్షణ గూర్చి ఆలోచిస్తూ దానిని సంరక్షించడానికి ప్రతి ఒక్కరు సాధ్యమయ్యే రీతుల్లో నిజాయితీగా కృషి చేయాలి. సృష్టి పరిరక్షణకై నడుం బిగించాలి. చెట్లను విరివిగా నాటుతూ సంరక్షించాలి. అప్పుడే భావితరాలకు మనుగడ. లేనిచో వాతావరణంలో గడబిడ. అందుకే పర్యావరణం పదిలం-పదిలం



యం.ప్రభు దయాల్
సాధారణ పర్యావరణ మిత్రుడు
కొత్తగూడెం

# మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తలపెట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహా పాదయాత్ర ను ప్రారంభించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



రామగుండం,17 మార్చి ((క్రాంతిన్యూస్ ):వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీళ్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు.ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్పై అక్కసుతో కాళేశ్వరం కూలిందనె నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు.

కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్?, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు.

కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను కొప్పుల ఈశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎల్లప్పుడూ నీరసం, అలసట విపరీతంగా ఉంటున్నాయా..?

హెల్త్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్ ):మనం శారీరకంగా, మానసికంగా శ్రమిస్తే అలసటగా అనిపిస్తుంది. దీని కారణంగా నిద్ర వస్తుంది. నిస్సత్తుగా కూడా అనిపిస్తుంది. బాగా అలసట చెందితే నీరసం, ఆయాసం వస్తాయి. దీంతో శరీరం సహజంగానే విశ్రాంతి కోరుతుంది. అయితే ఎలాంటి శారీరక లేదా మానసిక శ్రమ చేయకపోయినా కొందరికి అలసటగా, నీరసంగా ఉంటుంది. ఇలాంటి వారికి ఉదయం నిద్ర లేచినప్పటి నుంచే ఈ విధంగా అనిపిస్తుంది. దీంతో ఏ పని చేయాలనిపించదు. అలాగే కాస్త పని చేసినా కూడా విపరీతంగా అలసట



వస్తుంది. ఏమాత్రం శక్తి లేనట్లు ఫీలవుతారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందంటే.. పోషకాహార లోపాన్ని ఇందుకు కారణంగా చెప్పవచ్చు. రోజూ సరైన ఆహారం తీసుకుంటే ఈ సమస్య రాకుండా చూసుకోవచ్చు. పలు పోషకాలు లోపించడం వల్ల కూడా నిరంతరాయంగా అలసట, నీరసం కనిపిస్తాయి.

ఉదయం తినకపోవడం..

కొందరు ఉదయం ఎలాంటి ఆహారం తీసుకోరు. నేరుగా మధ్యాహ్నం భోజనం చేస్తుంటారు. వాస్తవానికి ఇలా చేయడం అసలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే రోజులో మనకు కావల్సిన ముఖ్యమైన పోషకాలను అందించే ఆహారాన్ని ఉదయమే తీసుకోవాల్సి ఉంటుంది. ఇది మనకు శక్తిని, పోషకాలను రెండింటిని అందిస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయడం తప్పనిసరి. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరంలో త్వరగా శక్తి నిల్వలు ఖర్చవుతాయి. దీంతో రోజంతా నీరసంగా ఉంటారు. చిన్న పని చేసినా అలసట విపరీతంగా వస్తుంది. కనుక ఉదయం బ్రేక్ ఫాస్ట్ మానేయకూడదు. కచ్చితంగా ఏదో ఒక ఆహారం తినాలి.

అతిగా ఉపవాసం ఉండడం..


మధ్యాహ్నం చేసే భోజనం కాస్త ఎక్కువ తిన్నా ఫర్వాలేదు. మధ్యాహ్న భోజనంలో శక్తి, చురుకుదనం కోసం కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు ఉండేలా చూసుకోవాలి. మధ్యాహ్నం కొవ్వులను తక్కువగా తినాలి. అలాగే మనం యాక్టివ్‌గా ఉండాలన్నా, చురుగ్గా పనిచేయాలన్నా రోజూ తగినంత నీళ్లను తాగాల్సి ఉంటుంది. నీళ్లను సరిగ్గా తాగితే జీవక్రియలు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించబడతాయి. దీంతో శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తుంది. మనకు శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట అనేవి ఉండవు. అలాగే వారంలో 1 రోజు ఉపవాసం చేయవచ్చు. కానీ మితిమీరిన ఉపవాసం మొదటికే మోసం వచ్చేలా చేస్తుంది. అతిగా ఉపవాసం చేయకూడదు.

ఐరన్ లోపించడం..

శరీరంలో తగినంత ఐరన్ లేకపోయినా కూడా నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. ఐరన్ తగ్గితే కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో సహజంగానే ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయి. ఇది నీరసం, అలసటను కలగజేస్తుంది. కాబట్టి ఈ లక్షణాలు కనిపిస్తుంటే ఐరన్ లోపం ఉందేమో చెక్ చేయించుకోవాలి. ఐరన్ లోపం ఉంటే డాక్టర్లు ఇచ్చిన మందులను వాడడంతోపాటు ఐరన్ ఉండే ఆహారాలను తినాలి. దీంతో నీరసం, అలసటకు చెక్ పెట్టవచ్చు. అలాగే ప్రోటీన్ల లోపం ఉన్నా, విటమిన్ సి లోపించినా కూడా చాలా మందికి అలసట, నీరసం వస్తుంటాయి. కనుక డాక్టర్‌ను కలిసి సరైన కారణాన్ని శోధించాలి. దీంతో సమస్య నుంచి బయట పడేందుకు అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంగా ఈ రెండు సమస్యలు ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో తీవ్ర అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్త పడిన వారు అవుతారు.

# పిల్లల కడుపుకు మేలు చేసే శొంఠి.. ఎలాగంటే..?

హెల్త్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్): పిల్లల కడుపుకు శొంఠి ఎంతో మేలు చేస్తుంది. శొంఠిలో జీర్ణక్రియను మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శొంఠి పొడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇమ్యూనిటీ పెంచడంతో పాటుగా నొప్పులు, వాపులు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పిల్లలకు వారానికి ఒక్కసారైగా ఒక స్పూన్ వరకు శొంఠి పొడిని ఆహారంలో భాగం చేయాలని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.గోరువెచ్చని నీటిలో ఒక చెంచా శొంఠి పొడి కలిపి పిల్లలకు వారానికి ఒకసారి ఇవ్వడం ద్వారా పిల్లల్లో జీర్ణక్రియ రుగ్మతలు వుండవని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అలాగే జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు



కూడా దరిచేరవని వారు చెప్తున్నారు. వేడి పాలలో చిటికెడు శొంఠి పొడిని రోజూ వేసి పిల్లలకు తాగిస్తే.. అనారోగ్య సమస్యలుండవు.అలాగే పెద్దలు ఈ శొంఠి పొడిని ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరానికి ఊహించని మేలు కలిగిస్తుందని చెబుతున్నారు.. ముఖ్యంగా బరుగు తగ్గాలని ప్రయత్నించే వారికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుందని అంటున్నారు. శొంఠి పొడిని అన్నంలో కూడా కలుపుకొని తినవచ్చు. ఇందుకోసం ముందుగా శొంఠిని వేయించుకోవాలి. ఆ తర్వాత కొద్దిగా జీలకర్ర, మెంతులు, వాము, ధనియాలు వేయించుకొని.. అన్ని కలిపి మిక్సీలో పొడి చేసుకోవాలి. ఈ పొడిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే రుచికి రుచి ఆరోగ్యం కూడా అంటున్నారు నిపుణులు. రోజూ ఒక ముద్ద శొంఠి అన్నం తింటే బరువు తగ్గడం ఖాయమని వారు చెప్తున్నారు

# జొన్నలతో ఇన్ని లాభాలా

హెల్త్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్): పూర్వకాలంలో బియ్యం ఎక్కువగా దొరికేవి కావు. డబ్బు కూడా అంత ఉండేది కాదు. కాబట్టి, ఉన్నవాటితోనే అన్నంలా చేసుకుని తినేవారు. వాటి వల్లే వారు హెల్దీగా ఉండేవారు. అందులో ఒకటి జొన్న అన్నం. దీనిని కాస్తా రవ్వలా చేసి వండితే జొన్న గట్కా. ఈ జొన్న రవ్వ గట్కాని చేయడం ఈజీ. ఎంత ఈజీ అయినప్పటికీ దాని వల్ల అంత లాభాలు ఉండవనుకోవద్దు. ఈ గట్కాని తింటే షుగర్ దగ్గర్నుంచీ క్యాన్సర్ వరకూ చాలా సమస్యలు దూరమవుతాయి.



కావాల్సిన పదార్థాలు

జొన్న రవ్వ 1 కప్పు

నీరు 2 కప్పులు

ఉప్పు తగినంతతయారీ విధానంగిన్నెలో ముందుగా నీరు పోసి స్టౌపై పెట్టి మరిగించాలి. తర్వాత అందులో కొద్దిగా జొన్న రవ్వని వేసి కలుపుతూ ఉడికించాలి. రవ్వ మెత్తగా ఉడికాక ఉప్పు వేయాలి. ఇక్కడ ఓ టిప్ ఏంటంటే సిమ్‌లో పెట్టి ఉడికిస్తే రవ్వ చక్కగా ఉడుకుతుంది. తర్వాత దీనిని దించేసి ఆరగించడమే. దీనిని కోడిపులుసు, మటన్ పులుసు, మేక తలకాయ పులుసుతో తినొచ్చు. వెజిటేరియన్స్ అయితే, పప్పు, సాంబార్, మజ్జిగ, ఉల్లిగడ్డ పులుసుతో కూడా తినొచ్చు. మీ ఇష్టం అండి. వేటితో తిన్నా కూడా మహా అద్భుతంగా ఉంటుంది. ఇక దీనిని తినడం వల్ల లాభాలు ఏంటో తెలుసుకోండి.

బరువు తగ్గడం

జొన్నల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల కొద్దిగా తినగానే కడుపు నిండినట్లుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కడుపు కూడా నిండుగా ఉన్నట్లుగా ఉంటుంది. కేలరీలు తక్కువగా తీసుకుంటారు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. పైగా ఈ జొన్నలు గ్లూటెన్ ఫ్రీ, కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు వీటిని హ్యాపీగా తీసుకోవచ్చు.

ఎముకలకి

జొన్నల్లో తగినంత మెగ్నీషియం ఉంటుంది. ఇది కాల్షియం శోషణని పెంచేందుకు హెల్ప్ చేస్తుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాల్షియం, మెగ్నీషియంలు ఎముకల ఆరోగ్యానికి హెల్ప్ చేస్తాయి. విరిగిన, వయసు పెరగడం వల్ల వచ్చే బోన్ ప్రాబ్లమ్స్‌ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా జొన్నల్ని తింటే ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ ప్రమాదం తగ్గుతుంది.

శక్తి కోసం

జొన్నల్లో నియాసిన్, విటమిన్ బి3లు ఎక్కువగా ఉంటాయి. నియాసిన్ అనేది బాడీలోని శక్తి జీవక్రియలో కీలకమైన భాగం. డైట్‌లో జొన్నల్ని చేర్చితే జీవక్రియ పెరుగుతుంది. అంతేకాకుండా, రోజంతా ఎనర్జీగా ఉంటారు. జొన్నగట్కాలో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చాలా వరకూ అప్పటికప్పుడు శక్తి అందుతుంది. అంతేకాదు. ఇందులో ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్ మన శరీరానికి చాలా అవసరమని అందరికీ తెలిసిందే.

షుగర్ లెవల్స్

జొన్నల్లో లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. టానిన్ ఎక్కువగా ఉండే జొన్న ఊక బాడీలో చక్కెర, పిండి పదార్థాల శోషణని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఎంజైమ్స్‌ని స్రవిస్తుంది. దీంతో జన్న శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను కంట్రోల్, ఇన్సులిన్ రెస్టిస్టెన్స్‌ని కంట్రోల్ చేస్తుంది. వీటితో పాటు ఇందులో ఫైబర్, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, ఫోలేట్ ఎక్కువగా ఉండడం వల్ల రక్తప్రవాహంలో గ్లూకోజ్‌ని నెమ్మదిగా విడుదల చేసి అబ్జార్బ్ అయ్యేందుకు హెల్ప్ చేస్తుంది. రక్తంలో చక్కెర పెరుగుదలని తగ్గిస్తుంది. జొన్నల్లో లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీని వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ రెగ్యులేట్ అవుతాయి. షుగర్ ఉన్నవారు తింటే దీంతో షుగర్ ఉన్నవారికి ఆ సమస్య తగ్గే అవకాశం ఉంది. రెగ్యులర్‌గా తింటే డయాబెటిస్ కంట్రోల్‌లోనే ఉంటుంది.

గుండె ఆరోగ్యం

జొన్నల్లో ఫైటోకెమికల్స్ ఫినాల్స్, టానిన్స్, ప్లాంట్ స్టెరాల్స్ హైపోకొలెస్టెరోలెమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. జొన్నల్లోని గుణాలు చెడు కొలెస్ట్రాల్‌ని ఎక్కువగా తగ్గిస్తాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ ఈ, బి, మినరల్స్, ఐరన్, మెగ్నీషియంలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి రక్త సరఫరాని పెంచుతాయి. దీని వల్ల ఇది ప్లేట్‌లెట్స్‌లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా కాపాడి గుండెపోటు, హార్ట్ స్ట్రోక్, అథెరోస్క్లెరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. దీంతో గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గించి ఇన్‌ఫ్లమేషన్‌ని కూడా తగ్గిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. గుండె సమస్యలు వచ్చే అవకాశం తగ్గుతుంది.

క్యాన్సర్‌కి


జొన్నల్లో పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి ఎన్నో రకాల క్యాన్సర్స్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జొన్న ఊకలో మానవశరీరంలో కీ రోల్ పోషించే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇవి అన్నవాహిక క్యాన్సర్, కడుపు క్యాన్సర్, కొన్ని రకాల క్యాన్సర్స్‌ని తగ్గిస్తాయి. గోధుమలు, మొక్కజొన్నలు తీసుకునేవారితో పోలిస్తే జొన్నలు తీసుకునేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా తక్కువ. కారణం, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్ కణాల ఏర్పాటుని ప్రోత్సహించే ఫ్రీ రాడికల్స్‌ని తొలగిస్తాయి.

జీర్ణ సమస్యలు, మలబద్ధకం

జొన్నల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా డైటరీ ఫైబర్ దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలైన బ్లోటింగ్, అజీర్ణం, మలబద్ధకం, ఇతర సమస్యలన్నీ కూడా తగ్గుతాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా మంది అజీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు రెగ్యులర్‌గా జొన్నల్ని ఇలా గట్కాలా చేసి తింటే చాలా వరకూ అవన్నీ దూరమవుతాయి. పైగా ఫైబర్ బాడీకి పోషకాలను అందేలా చేస్తుంది.

హిమోగ్లోబిన్

జొన్నల్లో ముఖ్య ఖనిజాలు ఉంటాయి. ఇవి బాడీలో రక్త ప్రసరణని మెరుగ్గా చేస్తాయి. ఎర్ర రక్తకణాల అభివృద్ధికి అవసరమైన ఐరన్‌ని అందిస్తాయి. దీంతో రక్త ప్రసరణ పెరుగుతుంది. రక్తలేమి సమస్యతో బాధపడేవారు వీటిని తీసుకుంటే చాలా మంచిది. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే జుట్టు కూడా పెరుగుతుంది.





# పాకిస్తాన్ ఆల్‌రౌండర్‌కు భారీ షాకిచ్చిన ఐసీసీ



స్పోర్ట్స్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్ ): పాకిస్తాన్ ఆల్‌రౌండర్ ఖుష్దిల్ షాకు అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ షాకిచ్చింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం మేర కోత విధించింది. అంతేకాదు.. క్రమశిక్షణ అంశంలో అతడి ఖాతాలో మూడు డిమెరిట్ పాయింట్లు జత చేసింది.

ఇందుకు సంబంధించి ఐసీసీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. న్యూజిలాండ్‌తో తొలి టీ20 సందర్భంగా ఖుష్దిల్ షా వ్యవహరించిన తీరుకు ఈ మేర కఠిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది.

కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లో గ్రూప్ దశలోనే నిష్క్రమించిన పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. కివీస్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు అక్కడికి వెళ్లింది.

**32 పరుగులతో టాప్ స్కోరర్‌గా**

ఈ క్రమంలో మార్చి 16న కివీస్- పాక్ మధ్య తొలి టీ20 జరిగింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు.. పాకిస్తాన్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. చాంపియన్స్ ట్రోఫీ తాలుకు వైఫల్యాన్ని కొనసాగిస్తూ పాక్ 91 పరుగులకే కుప్పకూలింది. పాక్ ఇన్నింగ్స్‌లో ఖుష్దిల్ షా 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

ఇక సల్మాన్ ఆఘా బృందం విధించిన 92 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూపాడుతూ ఛేదించింది. 10.1 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి టార్గెట్‌ను ఊదేసింది. ఇదిలా ఉంటే.. ఖుష్దిల్ షా తాను బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కాస్త అతిగా ప్రవర్తించాడు.

**అతడిని బలంగా ఢీకొట్టాడు**

పాక్ ఎనిమిదో ఇన్నింగ్స్‌లో కివీస్ యువ పేసర్ జకారీ ఫౌల్క్స్ బౌలింగ్‌లో వికెట్ల మధ్య పరుగులు తీసే క్రమంలో ఖుష్దిల్ షా.. ఫౌల్క్స్‌ను బలంగా ఢీకొట్టాడు. ఆ సమయంలో అతడు నిర్లక్ష్యపూరితంగా, దురుసుగా ప్రవర్తించినట్లు స్పష్టంగా కనిపించింది. ఈ నేపథ్యంలో క్రమశిక్షణా చర్యలకు పూనుకున్న ఐసీసీ.. ఖుష్దిల్ షాకు గట్టి పనిష్మెంట్ ఇచ్చింది. ఈ మేరకు.. “ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 సూచిస్తున్న నిబంధనను ఖుష్దిల్ ఉల్లంఘించాడు.

అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆటగాళ్లను, సిబ్బంది, మ్యాచ్ రిఫరీ లేదా ప్రేక్షకులు.. ఎవరినైనా సరే అనుచిత రీతిలో వారికి ఇబ్బంది కలిగించేలా తాకితే కఠిన చర్యలు ఉంటాయి. అందుకు తగ్గట్లుగా ఖుష్దిల్‌పై చర్యలు తీసుకుంటున్నాం” అని ఐసీసీ ప్రకటనలో పేర్కొంది. అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించడంతో పాటు మూడు డీమెరిట్ పాయింట్లు చేర్చింది.

**తప్పును అంగీకరించిన ఆల్‌రౌండర్**

గత 24 నెలల కాలంలో ఇదే ఖుష్దిల్ మొదటి తప్పు కాబట్టి.. ఇంతటితో సరిపెట్టింది. ఆన్ ఫీల్డ్ అంపైర్లు వేన్ నైట్స్, సామ్ నొగస్కి, థర్డ్ అంపైర్ కిమ్ కాటన్, ఫోర్త్ అంపైర్ క్రిస్? బ్రౌన్ ఫిర్యాదు ఆధారంగా ఈ మేర ఐసీసీ చర్యలు తీసుకుంది. ఖుష్దిల్ సైతం తన తప్పును అంగీకరించాడు.

కాగా 30 ఏళ్ల ఖుష్దిల్ షా లెఫ్టార్మ్ ఆర్థోడాక్స్ బౌలర్. అదే విధంగా.. ఎడమచేతి వాటం గల బ్యాటర్. 2019లో పాకిస్తాన్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఈ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ ఇప్పటి వరకు 15 వన్డేలు, 28 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఆయా ఫార్మాట్లలో వరుసగా 328, 376 పరుగులు చేయడంతో పాటు.. నాలుగు, మూడు వికెట్లు తీశాడు.

# టీమిండియా స్టార్లు.. హార్డ్ హిట్టర్లు, దిగ్గజ పేసర్లు.. ముంబైకి ఆరో టైటిల్ దక్కేనా?



స్పోర్ట్స్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన మేటి జట్టుగా ముంబై ఇండియన్స్‌కు పేరుంది. ఈ ఘనత సాధించిన తొలి జట్టుగానూ ముంబై రికార్డు చెక్కు చెదరకుండా ఉంది.

అయితే, గత కొంతకాలంగా అంబానీల ఫ్రాంఛైజీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. గతేడాది ఏకంగా పాయింట్ల పట్టికలో అట్టడుగున పదో స్థానంలో నిలిచింది. అయితే, మెగా వేలంలో తెలివైన కొనుగోళ్లతో మునుపటి వైభవం సాధించేలా ప్రణాళికలు రచించింది.

విదేశీ, భారత్ ఆటగాళ్ల తో జట్టుని పునర్నిర్మించే ప్రయత్నం చేసింది. జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా న్యూ జిలాండ్ వెటరన్ ట్రెంట్ బౌల్ట్‌ను రూ. 12.50 కోట్లకు కొనుగోలు చేసి బలమైన బౌలింగ్ ని రూపొందించే ప్రయత్నం చేసింది. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆల్ రౌండర్ దీపక్ చాహర్‌ను కూడా జత చేసి తమ బౌలింగ్ యూనిట్‌ను మరింత బలోపేతం చేసుకుంది.

మిచెల్ సాంట్నర్, కర్ణ్ శర్మలను చేర్చుకోవడంతో స్పిన్ విభాగం కూడా మరింత బలపడింది. ఇక విల్ జాక్స్, బెవాన్ జాకబ్స్, ర్యాన్ రికెల్టన్ లతో బ్యాటింగ్‌కు మునుపటి పదును సమకూర్చారు. అయితే భారత్ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల కాలంలో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు.

విదేశీ ఆటగాళ్లతో పాటు, రాబిన్ మింజ్, విఘ్నేష్ పుత్తూర్ మరియు రాజ్ బావా వంటి వారిని కనుగోలు చేసి యువ జట్టుని నిర్మించే దిశగా పావులు కదిపింది. అందువల్ల, ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన ఈ జట్టు అన్ని స్థావరాలను కవర్ చేసే ఆల్ రౌండ్ జట్టును నిర్మించడానికి తమ పర్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించింది.

**ముంబై ఇండియన్స్‌లో ప్రధాన ఆటగాళ్లు**

**ట్రెంట్ బౌల్ట్**

ఈ ఎడమచేతి వాటం సీమర్ మూడు సంవత్సరాల తర్వాత ఐపీఎల్ లో మళ్ళీ ముంబై ఇండియన్స్‌కు తిరిగి ఆడబోతున్నాడు. ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో ముంబై ఇండియన్స్‌కు చెందిన జట్ల తరఫున ఆడుతూనే ఉన్నాడు. బౌల్ట్ పవర్‌ప్లేలో రాణించడంలో మంచి దిట్ట. బుమ్రాతో పాటు ముంబై బౌలింగ్ ని ప్రారంభించే అవకాశముంది.

**ర్యాన్ రికెల్టన్**

దక్షిణాఫ్రికాలో బాగా రాణిస్తున్న స్టార్‌లలో ఒకరుగా ఖ్యాతి గడించిన రికెల్టన్ ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ లో తన బ్యాటింగ్ తో పరుగుల వర్షం కురిపించాడు. ఈ 28 ఏళ్ల వికెట్ కీపర్ ను మరో క్వింటన్ డి కాక్ గా నిపుణులు భావిస్తున్నారు.

**రాబిన్ మింజ్**

వికెట్ కీపర్ కూడా అయినా రాబిన్ మింజ్ తన అసాధారణ స్ట్రోక్ ప్లే తో విజృంభించి ఆడగలడు. దురదృష్టవశాత్తు బైక్ ప్రమాదం కారణంగా గత సీజన్‌కు దూరమైన , మింజ్ ఈ సీజన్‌లో మళ్ళీ తన సత్తా చూపించాలని పట్టుదలతో ఉన్నాడు.

**ముజీబ్ ఉర్ రెహమాన్**

గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్న తోటి ఆఫ్ఘన్ దేశస్థుడు ఎ ఎం గజన్‌ఫర్ స్థానంలో ఈ ఆఫ్ స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకున్నారు. రెహమాన్ తన టి 20 కెరీర్‌లో 18.11 సగటు తో నిలకడగా బౌలింగ్ చేయగల సామర్థ్యముంది.

**బెవాన్ జాకబ్స్**

న్యూజిలాండ్ కి చెందిన 22 ఏళ్ల హార్డ్ హిట్టింగ్ బ్యాటర్. తన అసాధారణ స్ట్రోక్ ప్లే తో ఇటీవల కాలం లో బాగా రాణిస్తున్నాడు. టీ20 కెరీర్‌లో 148.42 స్ట్రైక్ రేట్ తో ఉన్న జాకబ్స్ ఈ సీజన్‌లో అనేక మంది బౌలర్లకు తలనొప్పిగా పరిణమించే అవకాశం ఉంది.

# నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ అతడే.. మూడు ఫార్మాట్లలోనూ బెస్ట్: కోహ్లి

స్పోర్ట్స్ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్ ): భారత పేస్ దళ నాయకుడు జస్ప్రీత్ బుమ్రా పై టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లి ప్రశంసలు కురిపించాడు. మూడు ఫార్మాట్లలోనూ ప్రస్తుతం ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్ అతడేనని కొనియాడాడు. తాను ఎదుర్కొన్న బౌలర్లలో అత్యంత కఠినమైన బౌలర్ బుమ్రానే అని కోహ్లి వెల్లడించాడు.

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో సత్తా చాటిన కోహ్లి.. ప్రస్తుతం ఐపీఎల్-2025 సన్నాహకాలతో బిజీగా ఉన్నాడు. ఇందులో భాగంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సోషల్ మీడియాతో ముచ్చటించిన కోహ్లి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

**అత్యుత్తమ బౌలర్**

ఇక మీ కెరీర్‌లో ఎదుర్కొన్న టఫెస్ట్ బౌలర్ ఎవరన్న ప్రశ్నకు బదులిస్తూ.. “ప్రపంచంలో ప్రస్తుతం వన్డే, టెస్టు, టీ20 ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ ఎవరంటే.. జస్ప్రీత్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

ఐపీఎల్‌లో కొన్ని సందర్భాల్లో అతడు నన్ను అవుట్ చేశాడు. అయితే, ఎక్కువసార్లు నేనే అతడిపై పైచేయి సాధించాను. అయినా సరే.. మా ఇద్దరి మధ్య పోటీ అంటే ఎంతో ఆసక్తికరంగా, సరదాగా ఉంటుంది. ప్రతి బంతిని షాట్ బాదేందుకు నేను ప్రయత్నిస్తా.

నన్ను ఆపేందుకు అతడూ ట్రై చేస్తాడు. ఇద్దరి మధ్య పోటీ తీవ్రస్థాయికి చేరుకున్న వేళ.. ఎవరూ కూడా తగ్గకుండా ముందుకు సాగితే మజాగా ఉంటుంది కదా!.. ఇక నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నపుడు నేను రెగ్యులర్‌గా బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కొంటా. నాకు నచ్చిన, నేను ఆస్వాదించే మూమెంట్ అది. అంతేకాదు.. అదే కఠినమైన సవాల్ కూడా!” అని విరాట్ కోహ్లి చెప్పుకొచ్చాడు.



కాగా క్యాష్ రిచ్ లీగ్ ఆరంభమైన నాటి(2008) నుంచి కోహ్లి ఆర్సీబీలో కొనసాగుతుండగా.. బుమ్రా తన కెరీర్ ఆరంభం నుంచి ముంబై ఇండియన్స్‌తో ప్రయాణిస్తున్నాడు.

**ఫోర్లు బాదిన కోహ్లి.. అవుట్ చేసిన బుమ్రా**

ఇక 2013, ఏప్రిల్ 4న ముంబై తరఫున ఆర్సీబీతో మ్యాచ్‌తో బుమ్రా ఐపీఎల్‌లో అరంగ్రేటం చేసిన విషయం తెలిసిందే. నాడు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసి.. 32 పరుగులు ఇచ్చిన బుమ్రా మూడు వికెట్లు తీశాడు.

తన ఆరంభ ఓవర్లోనే కోహ్లి ఒకటి, రెండు, నాలుగో బంతుల్లో ఫోర్లు బాది చుక్కలు చూపించగా.. ఐదో బంతికి బుమ్రా విజయం సాధించాడు. నాడు 19 ఏళ్ల వయసులో ఉన్న బుమ్రా తన అద్భుత నైపుణ్యాలతో వికెట్ల ముందు కోహ్లిని దొరకబుచ్చుకుని.. తన తొలి వికెట్ సాధించాడు.

ఇక ఇప్పటి వరకు 133 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న బుమ్రా 165 వికెట్లు తీశాడు. ముంబై జట్టు ఐదుసార్లు టైటిల్ గెలిచిన సందర్భాల్లోనూ అతడు జట్టులో భాగంగా ఉన్నాడు.

మరోవైపు.. కోహ్లి జట్టు ఆర్సీబీ ఇంత వరకు ఒక్కసారి కూడా ట్రోఫీని ముద్దాడలేకపోయింది. ఇదిలా ఉంటే.. కోహ్లి- బుమ్రా టీమిండియాకు కలిసి ఆడుతున్న విషయం తెలిసిందే. కోహ్లి సారథ్యంలో బుమ్రా ఆడగా.. పలు సందర్భాల్లో బుమ్రా కెప్టెన్సీలో కోహ్లి ఆడటం విశేషం.

# అద్భుతాల కోసం ఎదురుచూడొద్దు: బ్రేకప్ వార్తల వేళ తమన్నా పోస్ట్



మూవీ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్):తరచూ అందమైన ఫొటోలు, వీడియోలు షేర్ చేసే నటి తమన్నా తాజాగా ఒక సందేశాత్మక పోస్ట్‌ను నెటిజన్లతో పంచుకున్నారు. జీవితంలో అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దని ఆమె కోరారు. దాని బదులు మనమే అద్భుతాన్ని సృష్టించాలని అన్నారు. తమన్నా ,నటుడు విజయ్ వర్మ తమ రెండేళ్ల ప్రేమ బంధానికి ముగింపు పలికారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ ఆమె పెట్టిన ఈ సందేశం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. దీనితోపాటు ఆమె తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను సైతం అభిమానులతో పంచుకున్నారు. రాషా థడానీ, మనీశ్ మల్హోత్రలతో కలిసి దిగిన ఈ ఫొటోల్లో ఆమె నవ్వుతూ కనిపించారు. తమన్నా పెట్టిన ఈ పోస్టులు చూసిన నెటిజన్లు ప్రేమ విఫలమైందనే బాధ నుంచి బయటకు వచ్చేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు.

'లస్ట్ స్టోరీస్ 2' చిత్రీకరణ సమయంలో విజయ్‌వర్మతో ప్రేమలో పడ్డారు తమన్నా. ఇదే విషయాన్ని వీరిద్దరూ పబ్లిక్‌గానే పలు సందర్భాల్లో బయటపెట్టారు. బాలీవుడ్‌లో జరిగిన ప్రతి పార్టీ, సినిమా ఈవెంట్స్‌లో కలిసి సందడి చేసేవారు. ఈ ఏడాదిలో వీరి పెళ్లి ఉంటుందని పలువురు అభిమానులు భావించిన తరుణంలో విడిపోయారనే కథనాలు తెరపైకి వచ్చాయి. తన తదుపరి సినిమా 'ఓదెల 2' ఈవెంట్స్‌కు ఆమె ఒంటరిగా హాజరుకావడంతో ఈ ప్రచారం జరిగింది. పెళ్లి, కెరీర్ విషయంలో మనస్పర్థలు రావడంతోనే ఈ జంట ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టేసినట్లు తెలుస్తోంది. తమన్నా పెళ్లికి ఓటు వేయగా.. విజయ్ మాత్రం అందుకు సముఖత వ్యక్తం చేయలేదట. వివాహానికి ఇంకాస్త సమయం కావాలని కోరారని బీటౌన్‌లో టాక్.

రవీనాటాండన్ నివాసంలో ఇటీవల జరిగిన హోలీ వేడుకలకు సైతం వీరిద్దరూ విడివిడిగా వచ్చి వెళ్లారు. ఫొటోల్లోనూ ఇదే దూరం కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫొటోల్లో ఆయన లేరు. ఆయన పంచుకున్న ఫొటోల్లో ఆమె కనిపించలేదు. దీంతో వీరిద్దరూ విడిపోయారనేది నిజమేనని పలువురు నమ్ముతున్నారు.

# జాన్వీ ప్రేమ అంగీకరించిందా?



మూవీ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్ ): భాషతో సంబంధం లేకుండా సినిమాలు ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకుంటున్న బాలీవుడ్ తార జాన్వీ కపూర్ .ఆమె, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' . ప్రేమకథా నేపథ్యంలో శశాంక్ ఖైతాన్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా సెప్టెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టారు ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్. ఇందులో తులసి పాత్రలో జాన్వీ, సన్నీగా వరుణ్ కనిపించనున్నారు. తులసి ప్రేమను దక్కించుకోవడానికి సన్నీ ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నాడు? చివరికి తులసి తన ప్రేమను అంగీకరించిందా? లేదా అనే కథాంశం ఆధారంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. కరణ్ జోహార్ నిర్మాత.

# రహస్యంగా చిత్రీకరణ పూర్తి చేస్తున్నాం: నిఖిల్



మూవీ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్ ): నిఖిల్ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న చిత్రం 'స్వయంభూ'. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతుంది. ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్స్ మూవీ యూనిట్ చాలా అరుదుగా పంచుకుంటోంది. తాజాగా నిఖిల్ ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా షూటింగ్ గురించి ఓ ఆసక్తికర విషయం పంచుకున్నారు. అలాగే 'కార్తికేయ 3' గురించి స్పందించారు.

"ఈ సినిమా కోసం ఏడాది నుంచి సిద్ధమవుతున్నాం. నా కెరీర్‌లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. మేం దీని షూటింగ్‌ను రహస్యంగా చేస్తున్నాం. ఇప్పటికే 95 శాతం షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రం ప్రేక్షకులకు కచ్చితంగా విజువల్ ట్రీట్ ఇస్తుంది. 'కార్తికేయ 3' కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని త్వరలోనే ప్రారంభించనున్నాం. చందూ మొండేటి స్క్రిప్ట్ సిద్ధం చేసేలోపు నేను 'ది ఇండియా హౌస్' చిత్రీకరణ పూర్తిచేయాలి. ఈ రెండు సినిమాలు నాకు ఎంతో ప్రత్యేకం" అని చెప్పారు.

సోషియో ఫాంటసీ చిత్రంగా రానున్న 'స్వయంభూ'లో నిఖిల్ పోరాటయోధుడిలా కనిపించనున్నారు. ఈ సినిమాలో ఆయన సరసన సంయుక్త మేనన్ నటించనున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ ఎనిమిది నెలలు కఠినమైన ఆహార నియమాలు పాటించారు. మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ నేర్చుకున్నారు. వియత్నాంలో 'ఆర్‌ఆర్‌ఆర్' కోసం వర్క్ చేసిన స్టంట్ కొరియోగ్రాఫర్ కింగ్ సోలోమాన్ వద్ద 45 రోజులు శిక్షణ తీసుకున్నారు.

# మణిరత్నం ఛాన్స్‌తో.. ఆ మూవీ దర్శకత్వం వదులుకున్నా: పృథ్వీరాజ్ సుకుమారన్



మూవీ న్యూస్,17 మార్చి (క్రాంతిన్యూస్): ఇటు నటుడిగా, అటు దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్ . 'లూసిఫర్' తో ఆయన మెగాఫోన్ పట్టిన సంగతి తెలిసిందే. 2019లో వచ్చిన ఆ సినిమా కంటే ముందే మరో చిత్రానికి ఆయన డైరెక్షన్ చేయాల్సి ఉంది. కానీ, నటుడిగా మణిరత్నం ఇచ్చిన ఆఫర్ వల్ల దాన్ని వదులుకున్నారట. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సుకుమారన్ ఈ ఆసక్తికర విషయం పంచుకున్నారు. ఆ సినిమా ఏదంటే?

పృథ్వీరాజ్ సుకుమారన్, ఆయన సోదరుడు ఇంద్రజిత్ సుకుమారన్, పార్వతీ తిరువోతు ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'సిటీ ఆఫ్ గాడ్' . తాను నటించిన ఈ చిత్రాన్ని సుకుమారన్ డైరెక్ట్ చేయాలనుకున్నారట. అదే సమయంలో మణిరత్నం 'రావణ్'లో నటించే ఛాన్స్ ఇవ్వడంతో.. ఆ అవకాశానికే ఓటేశారు పృథ్వీరాజ్. తొలి ఛాన్స్ మిస్ అయిన దాదాపు 8 ఏళ్ల తర్వాత 'లూసిఫర్'కి దర్శకత్వం వహించి, భారీ విజయం అందుకున్నారు. మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కించిన ఆ మూవీలో సుకుమారన్ కూడా నటించారు. ఆ మూవీకి సీక్వెల్‌గా రూపొందిన 'ఎల్2: ఎంపురాన్' పై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. తొలి సినిమాని మలయాళంలోనే రూపొందించిన సుకుమారన్.. సీక్వెల్‌ను పాన్ ఇండియా స్థాయిలో ఈ నెల 27న విడుదల చేయనున్నారు.

'బ్రో డాడీ'కి మమ్ముట్టి ఓకే చెప్పినా..!

'లూసిఫర్', 'ఎల్ 2' చిత్రాల మధ్యలో సుకుమారన్ తెరకెక్కించిన సినిమా 'బ్రో డాడీ'. ఈ మూవీ స్క్రిప్టును ముందుగా మమ్ముట్టికి వినిపించారట. ఆయనకు నచ్చిందిగానీ అప్పటికే వేరే ప్రాజెక్టుతో బిజీగా ఉండడం వల్ల చేయలేకపోయారని పృథ్వీరాజ్ తెలిపారు. ఆ సినిమానీ మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కించడం విశేషం.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com